
శ్రీ

రఘురామశతకము

ఇది

[illegible]

[illegible]



VIZIANAGRAM

Price] A. R. WORKS [0-2-0

1924

శ్రీ

రఘురామశతకము

ఇది

విశ్వబ్రాహ్మణులు కడియాం సత్యనారాయణకవిచే

రచియింపంబడినది

మొదటికూర్పు 500 [illegible]

VIZIANAGRAM

Price] A. P. Works [0-2-0

1925

పీఠిక.



ఆర్యులారా !

శ్రీరఘురామశతకము మిక్కిలి గూఢార్థము గాకుండునటులను పెద్దలకు పండితులకేగాక చదువరులగు బాలురకుఁగూడ సుకరముగా నర్థబోధ్యంబగు నటుల కందపద్యములచే రచియించినాఁడ.



శ్రీ రఘురామ శతకము.

క॥ శ్రీ మద్రవికుల వార్నిధి
సోమా! రిపుసైన్యభీమ • సురుచిరనామా
హేమమయాయోధ్యపుర
సీమా!సుగుణగణధామ • శ్రీరఘురామా॥ 1

క॥ నీపేర నొక్క శతకము
నేపలరగనే రచించి • యెంతయుబ్రీతిన్
నీ పాదయుగసమర్పణ
చే పరిపూర్ణుండ నగుదు • శ్రీరఘురామా॥ 2

క॥ పరమాత్మా • చిద్రూపక
సురపూజిత నళిననేత్ర • శోభితగాత్రా
పరమోపకార శుభకర
స్థిరముగ నావేల్పవీవె • శ్రీరఘురామా॥ 3

క॥ నిరుపేద యైన దీనుడు
పురుహాంబగు ద్రవ్యరాశి • బొందినమాడ్కిన్
ఉరుకలుషాత్ముండ నగునే
స్థిరమగు నీపాదుగంటి • శ్రీరఘురామా 4

క॥ మందారహార తారక
చందన కర్పూర • సారసారసకీర్తి
వందారు జనవశీకర
బృందారక కోటిధామ • శ్రీరఘురామా॥ 5
క॥ మత్తుడ దీనుడ జనుడను
విత్తపరాయణుడ • నపరిపీణుడ కలుషా
యత్తుడ నజ్ఞుడ నిక నీ
చిత్తము నను బ్రోచువల్ల • శ్రీరఘురామా॥6
క॥ కరితుభుజులైన నను దరిగునా
స్వతమగు నీమహిమదెలియ • నేర్తురె దేవా
గతినీవె నన్నుగావర
శ్రితజనమందారధీర • శ్రీరఘురామా॥ 7
క॥ అక్షీణ పారిపీణ్యం
బిక్షోణిని వెలయనెపుడు • గృపశిష్టుల సం
రక్షింపను వడిదుష్టుల
శిక్షింపను గర్తవీవె • శ్రీరఘురామా॥ 8
క॥ ఓ దాక్షిణ్య మహాత్మక
మోదికాలక వినోద • మోదా శరధీ
మోదీప దయాంబుధిమో
శ్రీదాయక పాహిపాహి • శ్రీరఘురామా॥ 9

క॥ ఓవాంఛిత జనకల్పక
యోవీర నిశాచరేంద్ర • నోకగ్నిజ్వలనా
యోవాసవ పూజిత యో
శ్రీవల్లభ గావు గావు • శ్రీరఘురామా॥ 10

క॥ ఓయమర లోకవందిత
యోయఖిలజగత్ప్రమోద • యోసర్వమయా
యో యాపద్బాంధవయో
శ్రేయాఢ్యా రిపువిరామ • శ్రీరఘురామా॥ 11

క॥ ఉద్ధారకుడవు నీయెడ
బద్ధులునై ప్రీతినీదు • పదయుగభక్తి
శ్రద్ధాత్ములైన జనులకు
సిద్ధించును కార్యచయము • శ్రీరఘురామా॥ 12

క॥ అంతర్యామిని శ్రితజన
సంతానుని భక్తలోక • సంత్రాణుని శ్రీ
కాంతుని శాంతు ననంతుని
చింతించెద నిన్ను నెపుడు • శ్రీరఘురామా॥ 13

క॥ రామహరే పాపభయ వి
రామ దయాంభోనిధే • ధరావల్లభ యో
భామా ప్రశస్యనామా సు
శ్రీమత్కర దివ్యనామ • శ్రీరఘురామా॥ 14

క॥ లోకంబులు గల్పింపను
ప్రాకటముగ బ్రోచుటకును లయ మొనరింపన్
లోకేశుడ వచ్యుతుడవు
శ్రీకంఠుడవై యరయ. శ్రీరఘురామా॥ 15

క॥ దేవా! రాక్షస కులవన
దావా కారుణ్యభావ. ధైర్యగ్రావా
పావననామా త్రిభువన
సేవితవర పాదయుగ్మ. శ్రీరఘురామా॥ 16

క॥ గుణగణ రత్నస్తోమా
రణభీమ పరిచరనామ. రాజన్మణి భూ
షణచయ ధామా బ్రహ్మే
శానయుత వినుతప్రణామ. శ్రీరఘురామా॥

క॥ వరదా సుజన వినోదా
సురరాడ్భవ వినుతపాద. సూనృతవాదా
పరిజన రక్షణమోదా
చిరతర కరుణాప్రసాద. శ్రీరఘురామా॥ 18

క॥ రారా బ్రోవగ రఘుకుల
వీరా జగదేకశూర. విమలాకారా
ధీరా స్త్రీజనమారా
శ్రీరమణీ హృదయచోర. శ్రీరఘురామా॥ 19

క॥ రారా కౌసల్యాసుత
రారా దశరథ కుమార • రారా శౌరీ
వే రా బలమందున స
చ్ఛూరీ మ శ్లోకములన • శ్రీరఘురామా॥ 20

క॥ శ్రితజన పోషణదక్షా
యతులిత కరుణారసాక్ష • యతిసద్వృక్షా
సతతని వేశన మోక్షా
శతికంఠేంద్రాదివక్ష • శ్రీరఘురామా॥ 21

క॥ శ్రీసతి మండితవక్షా
వాసవ పరపక్షశిక్ష • పాండవపక్షా
వ్యాసాది మౌనిరక్షా
శ్రీ సంపత్కరకటాక్ష • శ్రీరఘురామా॥ 22

క॥ మోదమ్ములు కల్మషచయ
భేదమ్ములుఁ బుణ్యమంత్ర • వేదమ్ములు నీ
పాదస్మరణమ్ములు సు
శ్రీదమ్ములు మా కుసెపుడు • శ్రీరఘురామా॥

క॥ పాపపుబనులకు సై చే
రేపింపక నామనంబు • బ్రియమారగనీ
రూప బ్రవిమలయోగ
శ్రీపూర్ణతనుండనిమ్ము • శ్రీరఘురామా॥ 24

క॥ వాసవవందిత చరితా
వ్యాసమునీంద్రాదివిహిత • భంజితదురితా
దాసోహంతవ దైవా
గోసరనుతపాదపద్మ • శ్రీరఘురామా॥ 25

క॥ ఖేటకమాయా భయదవ
నాటకదాటకవధించి • యతిరాట్క్రతువున్
బాటించి మేటిరక్కసి
జేటుల వారించితౌర • శ్రీరఘురామా॥ 26

క॥ చేతోమోదంబందుచు
ఖ్యాతిగమరిశివునివిల్లు • ఖండించిమహీ
జాతను సుగుణోపేతన్
సీతను పెండ్లాడినట్టి • శ్రీరఘురామా॥ 27

క॥ ఇమ్మారు వరములు వేడ్కతో
రమ్మనను బ్రోచుటకును • రయమునన్నతి గా
కామ్మా వందనమిదె లే
లెమ్మా గల్మషవిరామ • శ్రీరఘురామా॥28

క॥ మక్కుంటియనుగు జోడా
జక్కని నెమ్మోము వాడ • సాముల రేడా
నక్కసను జూపుకాడా
జిక్కులరక్కసులకీడ • శ్రీరఘురామా॥ 29

క॥ కొండాడెద నీపదములు
మండిత సత్కీర్తిఁ బొందఁ• మాబాలకముల్
ఖండించి గష్టఘంటము
జెండాడవె ప్రధనభీమ• శ్రీరఘురామా॥30

క॥ రామాయని నినుఁదలచిన
యామనుజుల పాపమంత• మఁగు నోహో నీ
నామ మహాత్మ్యము దెలియఁగ
శ్రీమంతా బ్రహ్మవశమ• శ్రీరఘురామా 31

క॥ నీనామజపము ఘనులకు
మానస సంస్మరణవిద్య• మఱి మోక్షశ్రీ
యానందసుఖావహము
శ్రీనాఘవినాశకంబు• శ్రీరఘురామా॥ 32

క॥ కామిత ఫలదాయక నీ
నామమహామంత్రసిద్ధి• నావంటిమహా
ధీమూఢులకు లభింపఁగ
భ్రేమతోఁదయసేయఁగదవె• శ్రీరఘురామా॥

క॥ నీనామ యోగవిధిచే
నానాకృతకలుషసంఘ• నాశకులగుచున్
దన్నారద వాల్మీకులు
శ్రీనాథా ధన్యులైరి• శ్రీరఘురామా॥ 34

క॥ నీనామ మహామంత్రము
నానంద సనందసనకు • డాదిమహార్షుల్
ధ్యానించి దన్మాహాత్మ్యము
చే నిర్మల కర్మ్ములైరి • శ్రీరఘురామా॥ 35

క॥ చిరభక్త వరదనారద
వరసంగీతనిరత ముని • వాంఛితఫలదా
సుర వైరివీర విక్రమ
స్థిర ధైర్య ప్రథవిరామ • శ్రీరఘురామా॥ 36

క॥ దేవా! ననుగావ సరగ
రావా విలసత్ప్రభావ • రావణవిపినో
ద్దావా దీనుడ నే నీ
సేవాపరతంత్రుడనుర • శ్రీరఘురామా। 37

క॥ పతితజన పావనంబను
ఋతమగు నీమేటిబిరుదు•నిల్పుకొనుము దూ
గృతపాపుడ నజ్ఞానుడ
శృతవేద ప్రణవధామ• శ్రీరఘురామా॥ 38

క॥ భీమాఘకాష్ఠముల నీ
నామస్మరణాగ్ని హోత్ర • నవకీలలచే
వేమారు వ్రేల్చి బుచ్చెద
క్షేమంకర కరుణగనవె• శ్రీరఘురామా॥ 39

క॥ కావుము యోదేవానను
గావంగల వేల్పువీవ • గావునమతినా
కీవేగతి నీపదరా
జీవమునే నమ్మినాడ • శ్రీరఘురామా॥ 40

క॥ నీవే గురుడవు దైవము
నీవే నారక్షకుడవు • నీవేసఖుడా
దేవా నీనామజపమె
జీవామృత ఫలమునాకు• శ్రీరఘురామా॥ 41

క॥ నీవే భూమ్యాకాశము
నీవే రవిచంద్రతార • నిగమమహాబ్ధుల్
నీవే దిగ్వననగముల్
నీవే సర్వంబు నిజము • శ్రీరఘురామా 42

క॥ పరుడ నికగాను సుమ్మా
నిరతము నిన్గొలుచుచున్న • నీభృత్యుడనో
పరమాత్మా యోవరదా
స్థిరముగ నను గావుగావు• శ్రీరఘురామా॥43

క॥ ధరనీక్షణము నె గాదిక
శరణార్థుడనీడ నెపుడు • సర్వాత్మక యో
కరుణానిధి రక్షింపుము
చిరసౌఖ్యము నొసగినన్ను • శ్రీరఘురామా॥

క॥ సురవర గరుడోరగ కి
న్నర కింపురుషాబ్ధి సుత • నరగంధర్వో
త్కరగిరి శశితరణిశిఖ
స్థిరమగు నీశక్తి భళిర • శ్రీరఘురామా॥ 45

క॥ ఇహలోక సుఖమె సతమని
గృహపుత్ర ప్రమదతుచ్ఛ • విభవాన్వితులై
రహినిను దలపక మదిదు
స్స్పృహతో సద్గతికిఁ బోరు • శ్రీరఘురామా॥ 46

క॥ శ్రీమానినీ మనఃప్రియ
శ్యామా! భూమీంద్రసోమ • కలుష విరామా
క్షమనుజ వినుతనామా
శ్రీమద్వైకుంఠధామ • శ్రీరఘురామా॥ 47

క॥ భువనైక సార్వభౌమా
యవికల పుణ్యైకధామ • యరిజనభీమా
పరిమల మేఘశ్యామా
శివమాని నుతాభిరామ • శ్రీరఘురామా॥ 48

క॥ సతత సుధీజనమాన్యా
ప్యతులిత సంపద్వదాన్యా • యఘపరిశూన్యా
వితతిలసద్గుణధన్యా
క్షితికన్యా వినుతజన్యా • శ్రీరఘురామా॥ 49

క॥ సంచిత సత్కార్తిగణ్యా
వంచితరాక్షసవరేణ్యా • భక్తశరణ్యా
చంచత్సుగుణాగణ్యా
రించోళితభూరిపుణ్యా • శ్రీరఘురామా॥ 50

క॥ లలిత సుధారసభాషణ
విలసిత సద్భవ్యవేషు • విరహితదోషున్
పలలాశన విద్వేషుణ
జెలువుగకీర్తింతునిన్ను • శ్రీరఘురామా॥ 51

క॥ దుల్లుంబాపము నినుగన
జెల్లుందాపంబులెదను • శీఘ్రమె సంవ
రిల్లుం జ్ఞానము తుద
రాజిల్లుంగైవల్యసుఖము • శ్రీరఘురామా॥ 52

క॥ పరులకు గీడొనరించుచు
పరధనముల కాసపడుచు • పాపస్థితి నీ
స్మరణనెఱుంగమి మత్తుకు
చిరసౌఖ్యవిదూరుడగును • శ్రీరఘురామా॥ 53

క॥ మంచగల వేల్పవంచను
వాంఛతొనిన్వేడుచుంటి • వరదా యికసన్
గొంచము సేయక దయర
క్షించగ భారంబునీదె • శ్రీరఘురామా॥ 54

క॥ నానేరము లెన్నకనను
సూనునియెడదల్లిమాడ్కి • జూడవె తండ్రీ
నేనన్యుడ గానుసుమీ
శ్రీనుతనీయాశ్రితుండ • శ్రీరఘురామా॥ 55

క॥ నాతప్పు సైపరాదా
తాతవునామీదనీకు • దయయేలేదా
నేతమాభక్తుడ గాదా
సీతావనితా వినోద • శ్రీరఘురామా॥ 56

క॥ జగతికపీంద్రుల తోడను
జగతీశుని తోడభక్త • జనములతోడన్
బగసేయువాడు మందుడు
భృగురామాగ్రహవిరామ • శ్రీరఘురామా॥

క॥ సారకవిత్వ మహత్వము
సారజ్ఞుం డెఱుఁగుగాక • జడుడేమెఱుఁగున్
నీరజరస మీగెఱుగునె
జేటికహిందోళమెఱుగు • శ్రీరఘురామా॥ 58

క॥ తరుణి నపుంసకజననకు
విరసునకున్ సరసకవిత • వికృతునకువరో
వరలక్షణ శుభగత్వము
స్థిరముగవిఫలంబుగాదె • శ్రీరఘురామా॥ 59

క॥ రంభారతి సౌఖ్యస్థితి
జంభారి యెఱుఁగునటుల • సరసమృదుకవి
తాంభోజముఖరసజ్ఞత
జృంభణము గరసికుఁడెఱుఁగు • శ్రీరఘురామా॥

క॥ అధమునకు సుజనగోష్ఠియు
విధవకు సౌందర్యశోభ • విరసాత్మునకున్
సదమలకవితాబోధయు
వృథవంతముగాక జనునె • శ్రీరఘురామా॥ 61

॥ సుజనావన కామారిపు
విజయోత్సాహాభిరామ • విబుధస్తోమా
అజశివ లబ్ధక్షేమా
త్రిజగన్నుత భవ్యనామ • శ్రీరఘురామా॥ 62

॥ రాక్షసకులవనదాహా
పక్షిశ్రేణీంద్రవాహా • భావుకగేహా
రక్షితసురసందోహా
శిక్షితరిపురాట్సమూహా • శ్రీరఘురామా॥ 63

అతులిత చేతోమోదా
సతతాంతర్మ్యవినోద • సమ్యక్ శ్రీదా
శతమఖరిపునిర్భేదా
జితసోమకలబ్ధవేద • శ్రీరఘురామా॥ 64

క॥ నేరమెనావల నేమియు
భారమెననుబ్రోవనీకు ◆ పరమమిదేలా
ఘోరమె నిర్దయుడవగుట
జేరమెనీపదము కెఱగి ◆ శ్రీరఘురామా॥ 65

క॥ కరివరు గాపాడితివని
గరుణతో ప్రహ్లాదభక్తు ◆ గాచితి వధర్మా
నరునేలినాఁడ వనుచును
స్థిరముగనిను వేడుకొంటి ◆ శ్రీరఘురామా॥ 66

క॥ కరిగాచుటొక్క బిరుదా
బోరిబోరి ప్రహ్లాదభక్తు ◆ బ్రోచుటఘనమా
నరుదోడ్పడుట ఋతంబా
స్థిరముగ నన్నేలునిజము ◆ శ్రీరఘురామా॥ 67

క॥ కరుణాలవాల మాధవ
వరదా గోవిందకృష్ణ ◆ పాపవిదూరా
వరభక్తపాల కేశవ
స్థిరతరనారాయణాఖ్య ◆ శ్రీరఘురామా॥ 68

క॥ నారాయణాయటంచును
గ్రూరాత్ముఁడజామిళుండు ◆ గొడుకుబిల్వనా
నారాయణాఖ్య శబ్దమె
జేరిచెనన్ముక్తి భళిర ◆ శ్రీరఘురామా॥ 69

క॥ రాముని వంటి మహాత్ముడు
రామునితో సాటివేల్పు • రామునికీడ్గా
ధీమంతుడెందు లేడని
ప్రేముడి సేజాట్లుచుందు • శ్రీరఘురామా ॥70

క॥ నాతండ్రి దీవరతుక
సీతో సరివేల్పు వీవె • నిక్కము నేన్నే
నాతో సరి దుష్కృతుడను
సీతాపతి నన్ను గావు • శ్రీరఘురామా॥ 71

క॥ పరమేశ్వర పురుషోత్తమ
పరసాధ్య పురాణపురుష • శౌరిముకుందా
మురహరణా నారాయణ
చిరపుణ్యగుణాభిరామ • శ్రీరఘురామా॥ 72

క॥ వందనమిదిగో రాఘవ
వందనమిదె వాసుదేవ • వందనము హరీ
వందనము నీకు కరుణా
సింధూ వందనము జేతు • శ్రీరఘురామా॥73

క॥ వందనమిదె నారాయణ
వందనమిదె నారసింహ • వందనమో గో
విందా వందనమిదియో
బృందావనచారకృష్ణ • శ్రీరఘురామా॥ 74

క॥ కోపాన పతిశపింపగ
పాపిష్టియహల్యతొల్లి ◆ పాషాణంబై
నీపదము సోకనెప్పటి
స్త్రీపాత్రతగాంచె భళిర ◆ శ్రీరఘురామా॥ 7

క॥ భజియింతు దైవరాయా
భజియించెద విశ్వరూప ◆ భజియింతునినున్
భజియింతు నీపదంబులు
ఋజుభావముతోడగనవె ◆ శ్రీరఘురామా

క॥ లంకంగాల్చి రిపుల ని
శ్శంకన్ వధియించిగాంచి ◆ జానకిదేవిన్
గొంకకవచ్చె భళీ నీ
లెంకహనూమానబలుడు ◆ శ్రీరఘురామా।

క॥ నీ కృపగల్గినవారికి
నేకార్యములేనిశీఘ్రము ◆ మీడేరునో హాహా
నీకరుణకు బాత్రునిగా
జేకొనవేనన్ను దేవ ◆ శ్రీరఘురామా॥ 78

క॥ కోతుల మూకలుదోడుగ
సేతువుబంధించి శుక్ర ◆ శిష్యులతోడన్
సీతాపహారి బురిగొని
సీతన్గొనివస్తివౌర ◆ శ్రీరఘురామా॥ 79

॥ నాదిక్కు నమ్మలేదిక
నాదిక్కును రక్షణంబు • నాజుట్టమవుగా
నాదైవమీ వెగానీ
శ్రీదయితా యన్య మెఱుఁగ • శ్రీరఘురామా॥80
॥ శరణార్థి యగు విభీషణు
గరుణతో రక్షించి బంక్తి • కంధరుబోరన్
బరిమార్చి లంకకరరే
స్థిరముగ బట్టంబు గడితి • శ్రీరఘురామా॥
స్థిరమా కాంతాసుఖములు
స్థిరమా ధనధాన్య కనక • గృహసంపదలున్
స్థిరమా దార సుతాదులు
స్థిరమా యీ దేహమింక • శ్రీరఘురామా॥
స్థిరమా యీవిభవంబులు
స్థిరమా సంసారతుచ్ఛ • జీవనఫలముల్
స్థిర మగు నీపదభక్తియు
స్థిర మగు నీ నామభజన • శ్రీరఘురామా॥
శ్రీగల్గమత్తులగుచును
వేగమనిను దెలుసుకొనరు• వెడగులునొక కా
సీగియు నీయదలంపరు
సేగుల పాలగుదురవుడు• శ్రీరఘురామా॥ 8॥

క॥ హేమాచల సమధీరా
భూమీంద్ర ప్రణుతసార • పుణ్యాగారా
కామాదిగుణవిదూరా
శ్రీమద్రిపువిజితసూర • శ్రీరఘురామా॥ 85

క॥ శీలాది గుణాసక్తా
పాలితయోగాపరమభక్త • పాపవిముక్తా
లీలావినోదయుక్తా
శ్రీలలనాపరిణయవక్త్ర • శ్రీరఘురామా॥ 86

క॥ దీక్షాపరతంత్రుడవై
కుక్షిలోబదునాల్గుభువన • కూటములొకటన్
రక్షించు దేవ ననుయము
శిక్షింపంగాక నేలు • శ్రీరఘురామా॥ 87

బంధురదీక్షా సీతా
సింధురగామిని సమేత • శ్రీరఘురామా॥ 88

క॥ హింసింతు రిపువర్గంబుల
[illegible] కోటి • [illegible]
[illegible] ఘాతకముల వా
[illegible] భవదీయకరుణ • శ్రీరఘురామా॥ 89

క॥ దుమ్రించెద నాశాపాశము
గాంచెద నీపుణ్యపదము • గాలునిభటులన్
జంచెద బ్రియమునవనను కూ
కూలించెద సద్భక్తవరుల • శ్రీరఘురామా॥

క॥ భద్రాచల వరగేహా
భద్రాచలనేత్రిమోహా • భక్తస్నేహా
క్షుద్రాసురతరిపువాహా
చిద్రూపక పాహిపాహి • శ్రీరఘురామా॥

క॥ కౌరవులు నాడుసభలో
క్రూరాత్ములు ద్రుపదతనయ • గోకలువొలువనీ
జీరలొసగి యాసాధ్విని
జేరికతో గాచితీవె • శ్రీరఘురామా॥ 92

క॥ మోదసమన్వితుఁడభవ
తోసదరుడా లక్ష్మణుండు • సుస్థిరవిజయో
న్మాదుడు నీసముఁడుధను
ర్వేదియునై గ్రాలెభళిర • శ్రీరఘురామా॥93

క॥ నయమూర వివిధ ఫలముల
భయభక్తిని నీకొసంగు • పావనశబరిన్
దయతో స్వర్గము జేర్చిన
ప్రియదేవా దిక్కునీవ • శ్రీరఘురామా॥94

క॥ సురుచిర సద్గుణధుర్యా
ధరణీభారైకవార్య ◆ దళితక్రౌర్యా
వరరుచివిజితశత సూర్యా
స్థిరతర చలితారిధైర్య ◆ శ్రీరఘురామా॥95

క॥ భక్తిని నిను సంస్మరించుట
రక్తిని నీకథలవినుట ◆ రహినినుగనుటల్
భక్తాగ్రేసరులకు ని
ర్ణిక్తపుసద్వ్రతములివియె ◆ శ్రీరఘురామా॥96

క॥ వేదాపహారి యగుచును
పాథోనిధిఁజొచ్చుదనుజు ◆ మత్స్యస్ఫూర్తిన్
భేదించి యిచ్చితెజానకు
శ్రీదములగు వేదములన ◆ శ్రీరఘురామా॥97

క॥ సురదనుజులు వడిమంథర
గిరిఁగొని సాంద్రంబుదరువ ◆ గ్రిందదిగ్రుంగన్
గరమనుగతికూర్మమవై
స్థిరధరమును నెత్తితౌర ◆ శ్రీరఘురామా॥98

క॥ ధారుణిఁ జాపగఁ జుట్టుచు
బారెడు హేమాక్షదైత్యు ◆ బలితువరాహా
కారత యమపురికంపిన
శ్రీరమణుని నిన్నుస్మరింతు ◆ శ్రీరఘురామా॥99

క॥ సుజ్ఞానివైన బాలకు
నజ్ఞానతనిగ్రహించి • నట్టిసురారిన్
బ్రాజ్ఞత సరసింహుడవయి
జిజ్ఞాసవధించితీవె • శ్రీరఘురామా॥ 100

క॥ అదితికి గశ్యపునకు ప్రియ
మొదవుకుమారునిగ వామ • నుండవునగు మన్
ఉదయించి బలినడంచితి
త్రిదశాలికి హితముగాగ • శ్రీరఘురామా॥

క॥ భూమిజమదగ్నికి పరశు
రాముడవైపుట్టి నృపుల • పరిహరించిమహా
ధీమతిగశ్యపునకు మహి
సేమంబున నొసగితౌర • శ్రీరఘురామా॥ 102

క॥ దశరధరాట్పుత్రుడవై
దశకంఠపముఖదుష్ట • దానవకోట్లన్
పొసగూల్చి విబుధవినుతు
ల్విశదముగానందితీవె • శ్రీరఘురామా॥ 103

క॥ జిష్ణుడవె పాపహారణ
నిష్ణాతుడవై జరించి • నెగడితిసద్వా
రిష్ణత బలరామాకృతి
గృష్ణుడు నీతమ్ముడవగ • శ్రీరఘురామా॥

క॥ కీలలర ముజ్జగంబుల
స్త్రీలన్న బాధ్ధతవరించి • త్రిపురాసురులన్
గూలదహించెడు శివునకు
లీలమొయిందోడు వైతి • శ్రీరఘురామా॥ 105

క॥ కేలనొక ఖడ్గమూనుచు
బాలగకల్క్యవతార • మూర్తివియనగా
నేలితివి తురగమెక్కను
శీలతవర్ణములు వెలయ • శ్రీరఘురామా॥ 106

క॥ హేలోత్పాటిత శైలా
శీలోపేనార్క్యపాల • సీతాలోలా
నీలీల తెలుగవశమె
శ్రీలలనా మణికిసైనం • శ్రీరఘురామా॥ 107

క॥ కపటుడను దుర్మదాంధుడ
జపహీనాత్ముడ నేరంచించు శతకంబిదిగో
కృపదీని జిత్తగింపుము
నృపకులవర సార్వభౌమ • శ్రీరఘురామా॥

క॥ యేమానవుడీ శతకము
నీమమున భక్తిమున్ నిత్యంబును శ్రీ
రామునకు నగ్రహంబున
నామనుజునకోఘునినారి • మైసుఖమబ్బున్॥ 109

క॥ ప్రౌఢులకును బాలురకు
మూఢులకును సహితమార్గ ◆ బోధ్యంబుగ
గ్రాహ్యాధిదలంచి రచించితి,
గూఢార్థ మభేద్యమనుచు ◆ కోవిదులారా॥

క॥ తప్పులు గల్గిన దిద్దుడు
యొప్పులుగని దప్పులనుచు ◆ నూహింపకుడీ
యెప్పాటనైన గవనపు
దప్పులులేనట్టి కవులు ◆ ధారుణిగలరే॥

ఇది విశ్వబ్రాహ్మణులు కడియం సత్యనారాయణ
కవిచే రచియింపఁబడిన శ్రీరఘురామశతకము



సంపూర్ణము.